సెన్సేషన్ కథ:

# భలే పెళ్ళాం

– టి. రెడ్డి శేఖర్

రతీ–మన్మధులు శృంగార సామ్రాజ్యాన్ని ఏలేవేళ...

చల్లని రాత్రి... పున్నమికి యింకా రెండు రోజులు గడువుంది. పది గంటల రాత్రి సమయం...

సౌదామిని ఒంటరిగా మంచం పై పడుకొనివుంది. కిటికీలో నుంచీ చంద్రుడు తన వెండి కిరణాలతో ఆమెను సుతారంగా తాకుతున్నాడు. అంతటి చల్లని రేయిలోనూ ఆమె శరీరం నుండి వెచ్చటి ఆవిరులొస్తున్నాయి! ఇరవై రెండోసారి అటు నుండీ యిటు తిరిగి పడుకొంది. ఎంతకూ నిద్రపట్టడం లేదు. ప్రతి జంటా ఆ వెన్నెల రేయిని సద్వినియోగం చేసుకొంటూ రాసక్రీడలో తేలిపోతూ వుంటుంది. కానీ తను మాత్రం ఒంటరిగా... ఆమె మనస్సు నిరాశతో నిండిపోయింది. ఇది తన దురదృష్టమా? తన భర్త మూర్ఖత్వమా?

సౌదామిని లేచి లైట్ వేసింది. తెల్లటి కాంతి ఆ గదంతా ఆక్రమించింది. డ్రస్సింగ్ టేబుల్ ముందు నిల్చుని, నిలువుటద్దంలో తన రూపాన్ని చూసుకుంది. తను అందంగా లేదా?

ఇరవై మూడేళ్ళ సౌదామిని అయిదున్నర అడుగుల ఎత్తు, ఎత్తుకు తగిన శరీర సౌష్టవం! పచ్చటి మేని ఛాయ!! పొంగుతున్న యవ్వనం! ఉరకలేస్తున్న పరువంతో మిసమిసలాడుతోంది.

తను కాలేజీలో చదువుతుండగా ఎంతమంది తన కోసం పడిగాపులు కాయలేదు? ఎంతమంది తమవైపు చూస్తేనే చాలని, తమతో మాట్లాడితేనే జన్మ ధన్యమని అనుకోలేదు!? అలాంటిది తన అందం తన భర్తను ఆకర్షించలేక పోతోందా?

ఒంటిపై నున్నవన్నీ ఒక్కొక్కటే తీసి పడేయసాగింది.

అద్దం ముందు ఆరబోసిన అందం!! ఆ గదిలోని ప్రతి వస్తువూ ఆమెను అలా చూసే భాగ్యం కలిగినందుకు పులకించాయి.

చురుకైన కళ్ళు, సన్నని తీర్చిన ముక్కు, పల్చటి బుగ్గలు, చిన్నిగడ్డం, క్రిందుగా... పచ్చటి మెడ... ఎత్తైన, విశాలమైన, బరువైన వక్షోజాలు... మెడను చుట్టి, రెండు కొండలమధ్య లోతైన లోయలోపడి కనపడకుండాపోయిన మంగళసూత్రాల గొలుసు... నున్నటి గుండ్రటి భుజాలు... నాజూకైన చేతులు... పల్చటి మడతపడ్డ పొట్టభాగం... రూపాయి నాణెమంత వున్న లోతైన బొడ్డు... క్రిందుగా... 'పారాబోలా' షేప్‌లో వున్న పల్చటి పొత్తి కడుపు... బలమైన నున్నగా మెరుస్తున్న ఊరువులు... వెనుకగా... సన్నటి తీగెలాంటి నడుము... ఎత్తైన పిరుదులు... తమలపాకుల్లాంటి పాదాలు... నున్నగా, వెంగుస్తున్న మేను... ఎంత అందంగా వుంది తాను! ఇంత అందాన్ని చేరువలో వుంచుకొని తనకేమీ పట్టనట్లు తన భర్త ఎలా వుండగలుగుతున్నాడు?

అందం, యవ్వనం యిచ్చిన ఆ దేవుడు ఎందుకింత ఆవేదన మిగిల్చాడు? ఆమె కళ్ళు వర్షించే మేఘాలే అయ్యాయి! ఆలోచనలు గతాన్ని వెతుక్కుంటూ రెండు సంవత్సరాల వెనక్కు వెళ్ళాయి.

** ** **

సౌదామిని ఎం.ఏ. రెండవ సంవత్సరం చదువుతుండగా గుంటూరు నుండి ఓ సంబంధం తీసుకొచ్చాడు ఆమె బాబాయి.

రామకృష్ణ అందగాడు, సెంట్రల్ గవర్నమెంటులో ఆరువేల జీతంతో యింజనీరు, సాంప్రదాయమైన కుటుంబం కావడంతో, వాళ్ళు రావడం, తనని చూడడం, ముహూర్తాలు పెట్టుకోవడం... నెలలో పెళ్ళి జరిగిపోవడం 'సినిమా'లా జరిగిపోయాయి.

పెళ్ళి నిశ్చయమైనప్పటి నుండీ సౌదామినికి మధురమైన ఊహలు నిద్రపోనివ్వడం లేదు. తియ్యటి కోరికలు కలవర పెడుతున్నాయి.

రామకృష్ణ అందగాడు ఆరడుగుల పొడవు. పచ్చటి గడ్డం. గుబురు మీసాలు, బలమైన శరీరం!

ప్రతి కన్నెపిల్ల కలలుగనే మొదటిరాత్రి అనుభవం గురించి ఎన్నో ఊహలు-ఊపిరి సలుపనివ్వడం లేదు సౌదామినికి.

ఆ మధురమైన రాత్రి రానే వచ్చింది!

తెల్లచీరతో, పాలగ్లాసుతో, మల్లెలు జడలో తురుముకొని, సిగ్గుతో తలుపు తీసింది. అతను తన రాకకోసమే ఎదురుచూస్తుంటాడు





. సిగ్గుతో, భయంతో అడుగుపెట్టిన తనను... కౌగిట్లో బంధించి, బుగ్గలపై ముద్దాడి... తన చేతులతో ఎక్కడెక్కడో మీటి... ఆ తర్వాత... ఇలా ఆలోచిస్తూ గదిలో అడుగుపెట్టి ఎదురుగా కన్పించిన దృశ్యం చూసి ఆశ్చర్యంతో అలాగే నిలబడిపోయింది.

గదిలో రెండు, మూడు దేవుడి పటాలముందు కూర్చుని... అస్పష్టంగా మంత్రాలు చదువుతూ... కళ్ళు మూసుకుని పూజ చేస్తున్నాడు రామకృష్ణ!! పది నిముషాలు అలానే నిల్చుండిపోయింది. ఎంతసేపటికీ అతను కళ్ళు తెరవకపోయేసరికి, పాలగ్లాసు పక్కన పెట్టి వెళ్ళి మంచం మీద కూర్చొంది.

దాదాపు గంట తర్వాత పూజ ముగించి కళ్ళు తెరచి ఆమె దగ్గరకు వచ్చాడు.

తర్వాత ముహూర్తం కోసం రెండు గంటలు వృధా చేశాడు.

ఆ తర్వాత... చేయకూడని పని తప్పనిసరి పరిస్థితుల్లో చేస్తున్నట్లుగా చేసి... తాను చేసిన 'తప్పు'కి దేవుడికి క్షమాపణలు కోరి... పడుకొని నిద్రపోయాడు.

అలా ఆమె మొదటిరాత్రి పేలవంగా రసహీనంగా గడిచిపోయింది.

హైదరాబాదులో క్రొత్త దంపతులిద్దరూ కొత్త కాపురం పెట్టారు. భర్త మనస్తత్వం ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. అతడి దృష్టిలో 'సెక్స్' అంటే ఓ బూతు పని! ఒక పాపం! దేవుడివల్ల ఘోరమైన నేరం!! విపరీతమైన దైవభక్తి! అంతకుమించిన చాదస్తం! ఉద్యోగరీత్యా నెలకు పదిహేను రోజులు క్యాంపులుండేవి. మిగిలిన పదిహేను రోజుల్లో రెండు, మూడు రాత్రులు మాత్రమే మొక్కుబడిగా 'పని' కానిచ్చేవాడు.

శుక్రవారం ఆడవాళ్ళలో లక్ష్మీదేవి వుంటుందని, ఆదివారం ఆంజనేయుడి రోజని, గురువారం

సాయిబాబాకు ఉపవాసమనీ యిలా రోజులన్నీ వృధా అయ్యాయి. అతను పెరిగిన కుటుంబ వాతావరణం అలాంటిది. అతని తల్లిదండ్రులు పూజ చేయందే పచ్చి మంచినీళ్ళు కూడా ముట్టేవారు కారు. పరమ నిష్ఠాగరిష్ఠులు. రామకృష్ణకు కూడా చిన్నప్పటి నుండీ అదే అలవాటయ్యింది! అది వయసుతో పాటు ముదిరి ఇలా చాదస్తంగా మారింది.

ఈ రెండేళ్ళుగా ఎలాగోలా సర్దుకొంది. తనూ వయసులో వుంది కదా? తనకూ కోరికలుంటాయని ఎలా చెప్పగలదు? ఒకటి రెండుసార్లు ప్రయత్నించింది. కానీ అతడు తనవో పురుగును చూసినట్లు చూశాడు! ఉన్నతంగా చదువుకొన్న అతడు ఉన్నతంగా ఆలోచించలేకున్నాడు!!

ఇక ఉపేక్షించి లాభం లేదు! ఎలాగైనా తన భర్త మూర్ఖత్వం నుండీ బయటపడేలా చేయాలి. లేకపోతే... తను జీవితంలో అన్నీ వుండి ఏమీలేని దానిలా అయిపోయి బ్రతకాలి...

వెంటనే ఉత్తరం వ్రాయడం ప్రారంభించింది.

** ** **

ఆ రోజు రామకృష్ణ ఆఫీసుకు రెడీ అవుతున్నాడు. గుమ్మంలో ఓ సాధువు ప్రత్యక్షమయ్యాడు. "హరహర మహాదేవ శంభో శంకర !! బాబూ రామకృష్ణా!" అని పిలిచాడు!!

రామకృష్ణ ఆశ్చర్యపోతూ 'ఎవరు మీరు? నా పేరు మీకెలా తెలుసు?" అని అడిగాడు.

స్వామీజీ 'పిచ్చివాడా త్రికాలజ్ఞానులం, హిమాలయాలలో తపస్సు చేసుకొంటున్నాము. దేవుడి ఆజ్ఞానుసారం నీ మూఢత్వాన్ని పారద్రోలడానికి వచ్చాము" అని అతనికి జరిగిన రెండు సంఘటనలను పూస గుచ్చినట్లు చెప్పాడు.

ఆనందభరితుడైన రామకృష్ణను తీసుకొని గుడికెళ్ళాడు.

దేవుడికి అర్చన చేయించి వచ్చి ఓ చోట కూర్చొని చెప్పడం ప్రారంభించాడు స్వామీజీ!

"నాయనా రామకృష్ణా! నీ భక్తి అతీతమైనది. నీ భక్తికి సంతోషించి దేవుడు తన దూతగా నన్ను నీ దగ్గరకు పంపాడు. నీ మూర్ఖత్వాన్ని పోగొట్టడానికే నేను వచ్చాను. నీవు భక్తిలోపడి ఎంతో విలువైన శృంగారాన్ని దూరం చేసుకొన్నావు! ఈ సృష్టికి మూలం శృంగారం!

నవరసాల్లో భక్తిరసం కంటే ముందు శృంగారాన్నే పేర్కొన్నారు. సంసారి కానివాడు సన్యాసి కాలేదు. శృంగారాన్ని అనుభవిస్తూ నీలాంటి మరో ప్రాణికి జీవం పోసినప్పుడే నీకు దేవుడి అనుగ్రహం లభిస్తుంది. దేవుడిని చేరుకోడానికి శృంగారం సులభమైన మార్గం!

"పున్నామ నరకం నుండీ రక్షించువాడు పుత్రుడు" అని పెద్దలు వూరికే అనలేదు. నీవు మిడిమిడి జ్ఞానంతో సంసార సుఖానికి దూరమైతే నీకు ముక్తి లభించదు! నీ భార్యతో ఎంత సుఖాన్ని పొందుతావో అంత దేవుడికి ప్రీతి పాత్రుడవుతావు. "శ్రీఘ్రమేవ సుపుత్రప్రాప్తిరస్తు!!" అని దీవించి వెళ్ళిపోయాడు.

రామకృష్ణ అక్కడే కొంతసేపు కూర్చున్నాడు నిశ్శబ్దంగా — గోపురం మీదున్న రకరకాల శృంగార భంగిమలను చూస్తూ!!

"స్వామీజీ చెప్పింది నిజమే! శృంగారం ఒక పాపమైతే దేవుడి గుడి గోపురాన ఎందుకు యిలాంటి బొమ్మలు చెక్కుతారు? అసలు దేవుడు మాత్రం పెళ్ళి చేసుకోలేదా? తనెంత పొరబాటు చేశాడు? కాలాన్ని ఎలా వృధా చేశాడు?... పశ్చాత్తాపంగా ఒక నిట్టూర్పు విడిచాడు.

అంతే ఆ రోజు నుంచీ సౌదామినికి ప్రతిరాత్రీ తొలి రాత్రే అయ్యింది.

రామకృష్ణ చూడని తన బాబాయి కొడుకు, గొప్ప డ్రామా ఆర్టిస్ట్ 'సూరిబాబు'కు మనసులోనే కృతజ్ఞతలు చెప్పుకొంది సౌదామిని!



## ఇన్సూర్

"ఈ రోజే మావార్ని ఇన్స్యూర్ చేసి — రేపే వారు చనిపోతే నాకెంత వస్తుంది?"

"కనీసం యావజ్జీవ కారాగార జైలు శిక్ష"

"ఆ!?"

— డా.ఆర్.విజయకుమార్ (రెడ్డిపాలెం)

* * *

## లవ్

"హాయ్ రాధికా... నీ లవ్ ఎక్కడి వరకొచ్చిందే?' వాన్నాళ్ళకు కన్పించిన ఫ్రెండ్‌ని అడిగింది.

"నాలుగో నెలదాకా వచ్చిందే" సిగ్గుపడుతూ చెప్పింది రాధిక.

— వి.సమిత (నెల్లూరు)



## ప్రాక్టికల్ మాన్

సంజయ్ దత్‌కిమధ్య సామాజిక స్పృహ బాగా పెరిగింది. బొంబేలోని రెడ్‌లైట్ ఏరియాలో ఎయిడ్స్‌కి వ్యతిరేకంగా ప్రచారం చేసాడు. ఎయిడ్స్ ఎంత భయంకరమైన వ్యాధో వివరించి, దాని నివారణకు కండోమ్స్ వాడాలని నొక్కి వక్కాణించాడు. అంతేకాదు చివర్లో తన జేబులోవున్న కండోమ్‌ని తీసి చూపించాడు!

అప్పుడుమరి! నీతులు 'చెప్పేందుకే కాదు' అని నిరూపించాడు!

—జెమిని




